REG.No.M.2185

REG.No.N.4

The First Teulgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for
H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁ బడును

హైదరాబాదు—దక్కను

1-3/31

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

...మము ౫ } ప్రమోదూతనామ సంవత్సర శ్రావణ బ॥ ౨ శ(ని)వారము 16—8—30 { సం॥...

...భాయి బహిరంగ సభ

...లబ్భాయి, విఠలభాయి పటేలు గారల ...త్సాహ పూరితోపన్యాసములు

...సాహిత్య మైనట్టియు, శాంతియుతే...ము, యూరేగింపులను జరుపుడు

...వారముతాటి ప్రాయం[illegible] బొంబాయి ...మైదానమునం దొక బహిరంగసభ నాయకు[illegible] బొంబాయిరాష్ట్ర కాంగ్రెసు మహా సభా[illegible] [illegible]. ఈ సభకు శ్రీమతి [illegible] సతిగారు అధ్యక్షత వహించిరి. విఠల...రును అప్పటనే యుండిరి. పండిత మదన...మాలవ్యాగార్లు కొంతసేపటికి అచ్చటికి విచ్చేసిరి. ఆశ్చర్యమునకు లోనైరి.

...లవ్యాగారి యుపన్యాసము

...దన మోహన మాలవ్యాగారు సభయందు ...పయిన యుపన్యాస మొసగిరి. ఇందు [illegible] ...కారణములను తెలుపుచు నిటుల [illegible]

...స్వాతంత్ర్యాధికార [illegible] [illegible] [illegible] ...చే నేను [illegible] [illegible] [illegible] ...ని నాదేశీయులకు [illegible] [illegible] [illegible] ...రముయు, యాతింపు [illegible] ప్రతి పట్టణ...రముయందట్టియు, దార్శ్య సాహిత్య మంద...లపుటకు జరుపవలయును. ఇటుల చేయుట ...కలదు. పోలీసు కమిషన్నరు ఆజ్ఞ [illegible] ...యున్నది. ఇట్టియాజ్ఞ నిరసాధించవ...పట్టణవాసి [illegible] ముఖ్యధర్మ[illegible] ...వాసుల ప్రాథమిక హక్కులు [illegible] ...కారములను [illegible] [illegible] వారు ...మ సంసిద్ధుడనై యున్నాను.

...బాయిగారి యుపన్యాసము

...శ్లేను భారత శాసన సభాధ్యక్షులగా ...పటేలుగారు గుజరాతి యందును, ఆంగ్ల...

మరియు యుత్సాహ భరితమైన యుపన్యాస మొసగిరి. ఆంగ్లేయమునం దుపన్యాస మొసగుచు నిటుల వచించిరి:—

విద్యార్థులును, న్యాయవాదులును నాకు పండిత మదనమోహన మాలవ్యాగారి బోలు నాయకులను విశ్వసించు నట్టి ప్రభుత్వమును వెంటనే కూలద్రోయవలెను.

మహాత్మాగాంధీగారి [illegible] గొప్ప గౌరవమును వల్లభాయి పటేలుగారు విడిపోయి నను భవింపబోవు చున్నప్పు డు పండిత మాలవ్యాగారిని [illegible] చేయించుకొనుట [illegible] [illegible] గాకుండెను. ఏ వ్యక్తి యీ నాడు [illegible] [illegible] యాతను [illegible] [illegible] [illegible] నాను. ఇంతేగాక ప్రభుత్వ ప్రతినిధియై యున్నాను.

వీరు సంధి విషయమున నిటుల చెప్పిరి. ఈ విషయము [illegible], [illegible] యున్నది [illegible] [illegible] ప్రశ్న [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] విరాకరించె నేను [illegible] దేశా భివృద్ధికి మాల కొఱకు మనుము.

వెలమ విద్యార్థుల ఉన్నత విద్య

మాడపాటి హనుమంతరావుగారు


ఉస్మానియా విశ్వవిద్యాలయము యొక్క మెట్రిక్యులేషను పరీక్షలో ఈ సంవత్సరము ఏ(న)గురు వెలమ విద్యార్థులు ఉత్తీర్ణులైరనియు వారందరును కాలేజి చదువుకొరకు హైదరాబాదు వచ్చి ఉత్సాహముతో విద్యావ్యాసంగము జరుపుచున్నారనియు వారిలోనొకరు నిజాంరాష్ట్రములో మెట్రిక్యులేషను పరీక్షయందు అత్యుత్తములలో మూడవ స్థానము నాక్రమించిరనియు తెలిసినది. ఈయంశము ఆంధ్రులకు సామాన్యముగను, వెలమ కులస్థులకు ముఖ్యముగను సంతోషావహమైన విషయము. ఈ ఐదుగురు గాక ఇదివరకే—అనగా గత వత్సరముననే—కాలేజిలో ప్రవేశి(ంచిన) ఉత్సాహ వంతుడగు వ్యక్తిమూర్తొకొన్ని విద్యార్థిని కూడకలుపుకొనినచో, ఇప్పు(డు) విద్యార్థులు కాలేజిలలో నగరమున నున్నారు. ఈవిధముగా వెలమ యువకులు వి(ద్య)యందు అనురక్తమును చారిత్రికమును మనము పొందు సుదృశ్యులగు చున్నారు.

నిజాం రాష్ట్ర వెలమ జనసంఘము ...రు మూడు సంవత్సరములకు ముందు కొంతపని యారంభించియుండెను. అట్టి ...లలో ముఖ్యమైనది కరీంనగరములోని వె(లమ) బోర్డింగు. దీనిని వృద్ధిపరచుటకు ఎంతయో ...ము కలదు. సంఘమువక్షమున వెలమ(కు)లకు ప్రోత్సాహ సహాయము[illegible] జరుగుట ...వశ్యమై యున్నది. సంఘములోని వారందరు ...వంతులు కారు. ప్రతి జనసంఘమునందును విద్యార్థులు వృద్ధికాములై యుండియు ద్ర(వ్య)సహాయము నపేక్షించు స్థితిలోనుందురు. వెలమ ...రులలో ఈ సంవత్సరము కాలేజిలో ప్ర(వేశిం)చినారొకరు అట్టి సహాయముపొంద నవసరమ(గు) ...తరేనుసు కలిగి యున్నారని మాకు తె(లిసినది.) ఆ సహాయమైనను ఎంతో గొప్పది కాదు. (సం)వత్సరమునకు రు ౨౦౦ లు అయిన చాలు ...దేశమునందలి వెలమ మహాశయులు గాని విద్యాభిమానులు గాని ఈ ద్రవ్యము సా(ంతము) గాని ఇందులో నొకభాగముగాని పంపదల(చిన) కేంద్రసంఘ కార్యదర్శినగు నావద్దికి పంపవ(చ్చును.) వివరములు నావలన దెలిసికొన వచ్చును. ...కులస్థులు గౌరవము కలవారు దేశీయుని ...వారు వారిలో లేరు. కనుక వెలమ ...(జనులు) అభిమానము జూపుట కిది తగిన సమయము.

Brake Pills Chicacole city

బ్రేక్ పిల్సు

ముసలివాండ్రను యౌవన వంతులుగా జేయును



పలుచబడిన వీర్యమును గట్టి పరచును. ఎక్కువ సేపు బలమును కలుగజేసి సంసార సౌఖ్యమునకు అవకాశ మిచ్చును శరీరమునకు తేజస్సు కలుగజేయును ఎటువంటి సుఖసంబంధమైన జాడ్యములైనను శేరజాలవు. ౧ గంటలో మీకి అద్భుతసంభోగశక్తి కనపరచి ఆనందమును కలుగజేసి స్త్రీపురుషులను తనివినొందించును. హైరాగిదిటీక, రసవిషగంధకాదులు కలియలేదు.

౩౦ మాత్రలు గల సీసా రూపాయలు ౧-౦-౦ ౬౦ మాత్రలు ౨-౦-౦

వశీకర లేహ్యము

క్యాటలాగు ఇనాం

వీర్యమును గట్టిపరచును సింహముతో పోరాడగల శక్తినిచ్చును. సంభోగమునకు కొంత వ్యవధినిచ్చును. రక్తము శుభ్రపరచును. గొడ్డాండ్లకు సంతానము కలిగించును. స్త్రీ పురుషులకు ఆనందము కలుగజేయును. బంగారుతో చేయబడెను. గుణము లేకున్న వారికి డబ్బువాపసు అంపెదను. సెగరోగములు అంతరించుటకు జర్మనీ క్యాప్సు రొల్సు ౩౦ పెట్టెలు రూ ౧-౪ పెట్టెలు౩ రూ ౩-౧౨-౦ డబ్బా ౩౦తు.రు ౩రూ తమే. ఆర్యవైద్య ఆశ్రమం. చికాకోల్ సిటి గంజాం జిల్లా.

సిలుకువంటి మజిలీనులు

దొరలు ప్రీతిగా వాడెదరు. అన్ని కాలములలోను వాడతగినవి. కొంబిలుకాను ౧౨ గజములు. పెద్ద కండువాలగును. రు ౭-౮-౦. ఆరు కమీజులు - ౫ అంగుళములు. పొడకొలత పనితనమైనవి. పెట్టె రు. ౯-౦-౦, పట్టు కమీజులు ౩ గల పెట్టెమీరు అంపిన కొలత ప్రకారము అమర్చినవి. రు ౯-౦-౦. అక్కరలేనిచో ఖర్చుల నిచ్చి అంపెదము. సూర్యకాంతి పువ్వు రాగము ఉపలకలు ప్రతిరాయికిపుంసుకు సెట్టు ౫ రకములు రూ ౫. గుపా అండు కొ చికాకోల్ సిటి గంజాం జిల్లా

కలరా కలరా

నలువైపుల కలరా వ్యాపించినది, కాని పరమేశ్వరుని కృపవలన

జిందా తిలస్మాత్

దానితో నెట్లు పోటీ చేయుచున్నదో చూడుడు

పన్మజీ పిసంజీ ముఖ్తారులగు రహీంఖాన్ సా॥ మాకిట్లు వ్రాయుచున్నారు:—

అబ్దుల్ కరీం సా॥ వర్తకులకును, ధూసాన్ కంపెని క్లర్కులగు సోబారు గారికిని అత్యంత నాకరుకను కలరా సోకను నిరతము ప్రాణములపై ఆశవదలుకొనిరి కాని కరామతుల్లా హుసేన్ సా॥ వర్తకులు ముఖ్యగుమాస్తా ఔషధమును క్రమముగ నుపయోగించిరి అందుచే వారు ఆరోగ్యమును బొందిరి

దీనిని బట్టి మేము విన్నవించునదేమన అంటువ్యాధులగు కలరా ప్లేగు సంభవించినపుడు జిందాతిలస్మాత్ యొక్క ఒక చుక్క మొదలుకొని అయిదుచుక్కలవరకు వారివారి వయస్సునుబట్టి త్రాగినను ఇచ్చినను ఈ వ్యాధి అంటవని తెలుపుచున్నాము

టెలిఫోన్ ౬౦౪

కార్ఖాన జిందా తిలస్మాత్

Zinda Tilasmath

కాచీగూడ, హైద్రాబాదు (దక్కన్)



స్థాపితము ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్ 1923

హెడ్ ఆఫీసు మచిలీపట్టణము — బ్రాంచి కాకినాద

నెం 877 రెసిడెన్సీరోడ్డులో కొలది దినములలో బ్రాంచికొకదానిని స్థాపించుచున్నారు. అన్నివిధములైన బ్యాంకు వ్యవహారములు జరుప బడును.

కరెంటు ఎక్కౌంట్లు: రూ. 100. అంతకుపై మొత్తములతోను తెరువ వచ్చును. జనవరినుండి జూన్ వరకూ సం॥ నకు రూ. 2½%, జూలైనుండి డిశెంబరు వరకూ సం॥నకు 2% చొప్పునను, నెలసరికనీసపు నిలువ మొత్తములపై వడ్డీయివ్వ బడును. హాలీ ఎక్కౌంట్లు మీాద జూలైనుండి డిశెంబరుతో అంత్యమగు ఆరు నెలలకూ వడ్డీఇవ్వబడదు.

సేవింగ్సు బ్యాంకుఎక్కౌంట్లు: రూ. 5 తో తెరువవచ్చును. కల్దారు ఎక్కౌంట్లపై నూటికి సం॥ నకు 4½, హాలీఎక్కౌంట్లుపై నూటికి సం॥ నకు రూ. 4 చొప్పునను, ప్రతినెల 6 వ తేదీ మొదలుమాసాంతములోగా, రూ. 3000 లకు మించక నిలువయుండు కనీసపు మొత్తములపై వడ్డీ ఇవ్వబడును.

ఫిక్సెడ్ డిపాజిట్లు: రూ 5000 వరకూ ఒక సంవత్సరమునకు 4½% ఇవ్వబడును. ఇంతకు మించిన మొత్తములకు గాని సంవత్సరముకన్న ఎక్కువ కాలము నిలువ యుంచబడు మొత్తములకు గాని ఇవ్వబడు రేట్లు వివరము, బ్యాంకునందు తెలుసుకొనవచ్చును

బ్యాంకు ఆదివారము తప్ప ప్రతిదినము 9 గంటలు మొదలు 3 గంటలు } వరకు తెరచి
శనివారము 9 గంటలు మొదలు 1 గంట } యుండును.

డి. యస్. శాస్త్రి ఎం. ఏ. సర్ట్. ఏ. ఐ. బి. సెక్రెటరీ } రావుబహద్దూరు శిడింబి హనుమంతరావు పంతులు బి. ఏ., బి. యల్., మేనేజింగు డైరెక్టరు.

ఇతర వివరములకు: ఏజంటు ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్, హైదరాబాదు (దక్కన్)

పుష్పతార హేరాయిల్

ఇందు క్రొవ్వుగాని వెంట్రుకలకు నష్టము కలిగించు ఇతరవస్తువులుగాని ఏమాత్రము కలియలేదు. ఇది మెదడుకు బలము కలిగించును గనుక మెదడుతో పనిచేయువారలకు చాలామంచిది ఈ గుణములు కలిగియు సువాసనయందు నిరుపమానమై యున్నది. సీసా ౧ కి రూ ౧

ఓటో పుష్పతార

మంచి మల్లెపువ్వుల సువాసన గలది వెల నగము ఔన్సు ౧-౧౨-౦ పావుఔన్సు రు ౧-౦-౦ ఒక డ్రాము అ. ౧౦ మూడువంతు డ్రాము అ. ౮

BHAGWAN & Co
Perfumers Guljar House
HyderabadDn

రాత్రింబగ మోటారు టాక్సీలు లభించును.

కక్రం మోటారు టాక్సి

ఈ. వ. నిశిజనాంపల్లి హైద్రాబాదు సేవక్

గోలకొండపత్రిక
ప్రమోదూత నామ సం॥ శ్రావణ బ॥ ౭
శనివారము

రాజకీయశాఖ: మేలాదు యుత్సవము

మన రాజకీయశాఖ యందు మేలాదున్నబీ-మహమ్మదు ప్రవక్త జన్మ దినోత్సవము—ఏతచ్ఛాఖోద్యోగుల పక్షమున నేను నాయంత్రముల జరుపబడునని ప్రకటింపబడినది. ఈవిషయమునుగూర్చి ఒక నగరనివాసి వ్రాసినలేఖను స్థలాంతరమున ప్రకటించి యున్నాము. రాజకీయ శాఖయేమి మత యుత్సవములు జరుపుటేమి యని మాకాశ్చర్యమగుచున్నది.

ప్రభుత్వము ఏకమతముతో సంబంధముండరాదని రాజనీతికోవిదులందఱును అంగీకరించినవిషయమే. అందువలననే ప్రభుత్వము మత విషయములందు తాటస్థ్యము వహించును. దేశమునందుండు ప్రజలందఱును ప్రభుత్వమునకు సమానులు. ఒక మతముయెడ ప్రేమయు, వేరొకమతమునెడ ద్వేషమును ప్రభుత్వము జూపరాదు. ఈ న్యాయము ననుసరించియే మనరాష్ట్రమునందుకూడ అమలుజరుగుచున్నది. కొన్ని సంవత్సరముల క్రింద మాల్గుజారి మున్నగు కొన్నిప్రభుత్వ కార్యాలయములందు ఈ యుత్సవము జరుపబడినను, పరిపాలనమునందు మార్పులు చేయబడిన పిమ్మట నవి యాగిపోయెను. అయినను మూడునాలుగు సంవత్సరముల పిదప మరల రాజకీయశాఖా-రాష్ట్రమునకు ముఖ్యశాఖ—కార్యాలయమున మేలాదుయుత్సవము జరుపుట యోద్యమనుటలో సందియమేమి!

ఈ యుత్సవము జరుపుటవలన ఎన్నియో అనవసర విషయములు బయలుదేరును. మేలాదు యుత్సవము జరిపినట్లు ఆశాఖయందలి హిందూద్యోగులు శ్రీవుగణపతి యుత్సవము నసరా జరుపుటకు ప్రయత్నించవచ్చును. పార్సీలు నౌరోజు యుత్సవమునకై పూనవచ్చును. క్రైస్తవులు క్రిస్మసు చేయుటకు కోరవచ్చును. ఈ ప్రకారమన్ని మతములవారి యుత్సవములు జరుపుకొనునట్లు మన రాజకీయ శాఖాకార్యదర్శులు అనుజ్ఞ ప్రసాదించెదరా? అనుమతి నివ్వనియెడల మహమ్మదీయేతరులయెడ అనాదరణ జూపినట్లు కన్పట్టదా? దీనివలన రాష్ట్రమునందుండు వివిధ మతస్థులలో భేదభావములు మొలకలెత్తి మత సంబంధమైన మనస్పర్థలు కలుగకుండునా? ఒకవేళ అన్నిమతముల వారు తమతమ యుత్సవములను జరుపుకొనుటకనుజ్ఞ నిచ్చెదరనియే ఒకనిమిస మాత్రము ఒప్పుకొనిన మనరాజకీయశాఖ మతశాఖగా మారకుండునా? అప్పుడు మనరాజకీయశాఖ మత యుత్సవములు జరుపుకొనుచుండుననియే ప్రపంచము భావించదా? చూచితిరా! ప్రభుత్వమువారి పక్షమున నొకమేలాదున్నబీ జల్సాచేసినంతనే ఎన్నిగాఢమైన విషయములుద్భవిల్లుచున్నవి. కనుక మత యుత్సవములకై ప్రభుత్వము పూనుకొనరాదని మాయభిప్రాయము.

మన రాజకీయ శాఖోద్యోగుల స్వమతాభిమానము ప్రశంసనీయము. మేలాదుజల్సా మహమ్మదు ప్రవక్త (అత్యమాత్మకు శాంతి కలుగుగాక) జన్మదినోత్సవ మగుటచేతను, మేముకూడ సర్వమతములయెడ ప్రేమయు భక్తియుగలవారమగుటచేతను, ఈ యుత్సవము జరుపవలయుననియే మా అభిప్రాయము. అయినను పైన వివరించినట్లు నూతన పరిస్థితులు కలుగుటకు మార్గము నూపక ఈ శాఖోద్యోగులు తమ తమ చందాలతో శాఖాకార్యాలయమునందు గాక వేరొకచో జరుపుకొనవలయునని సూచించుచున్నాము. ఒక ఈశాఖవారు మాత్రమేకాదు. అన్ని శాఖలవారును, పాఠశాలలవారును కూడ ఇదే విధముగ చేయవలయును. లేనిచో అధిసంఖ్యాకులగు రాష్ట్ర ప్రజలు అన్యథా తలంతురు. ముఖ్యముగ మతవిషయములకు సంబంధము లేనట్టియు, రాష్ట్రప్రజల నిష్పాక్షికదృష్టితో పరిపాలించవలసినట్టియు, రాజకీయశాఖవారీ యుత్సవము జేయుటకై పూనికొనినందునను, వారివలె ఇతర శాఖలవారు నడచెదరని అనుమానముచేతను, మేమీ విమర్శనమునకు పూనవలసివచ్చెను. కాని ఇస్లాంమతముయెడ ద్వేషముచేకాదు. నిమక్త యుత్సవములగూర్చి దయామయులగు ప్రభుత్వమువారు దీర్ఘముగా నాలోచించి ముందు నిట్టివి జరుగకుండునట్లు ఆజ్ఞాపించెదరని కోరుచున్నాము.

హిందూస్థాని భీమా కంపెనీలు

Unhappy India has been the happy hunting ground of all classes of foreign exploiters, Every India.ı should deem it a point of hoııour to insure his life with an Indian ınsurance Company.

——Acharya Ray.

గతమాసమందు ఆచార్య ప్రఫుల్లచంద్ర రాయిగారు మద్రాసులో నుపన్యసించుచు కొన్ని యమూల్య విషయములను సెలవిచ్చి యుండిరి. మనము దరిద్రులమగుటకు గారణము మనమే గాని యితరులుగారని వారభిప్రాయ మిచ్చిరి. కారణమేమన మనము విదేశీ వస్తువులపై పడి చచ్చుచున్నాము. ఎవ్వరెంత బుద్ధిచెప్పినను మన మూర్ఖత్వమును వదలము. ఇదివరక్కీపత్రికలో నెన్నియో మారులు స్వదేశీవిషయమై వ్రాసియున్నాము.

మహాత్మా గాంధీగారీ నాలుగైదు మాసములనుండి తమ యుద్యమమును ప్రారంభము చేసినప్పటినుండియు విదేశవస్త్ర బహిష్కారము ఆశ్చర్యకరమగునట్లుగా కొనసాగింపబడినది. ఈ విదేశవస్త్ర బహిష్కారమును రాజకీయ సమస్యగా భావింపకూడదు. ఇది విశేషముగా మన యార్థికసమస్యయే. మన దేశ ద్రవ్యము నానా విధములుగా విదేశమునకు పోవుచున్నది. కేవలము బట్టలకేకాదు మనము విదేశములకు ద్రవ్యమిచ్చునది. మన ధనికులు ద్రవ్యమును దుర్వినియోగముచేసినట్లుగా మరెవ్వరును చేయరు. మన దేశములో తినుపదార్థము లెంత రుచి తప్పినవో యేమోరుచిపచిలేనట్టిబలము నియ్యజాలనట్టియు బిస్కెట్లు, చాక్లెట్లు, జామ్ డబ్బాలు, చా, కాఫీ డబ్బాలు, గోల్డుఫ్లాకుసిగరెట్ల డబ్బాలు మున్నగునవి మన ధనికుల నాకర్షించినవి.

పరిశ్రమము చెప్పబోయినదేమన మన దేశములో భీమాకంపెనీలెన్నియో మరతెగా మన జనులు, ఇంగ్లాండు, అమెరికా మున్నగు విదేశపు భీమా కంపెనీలలో తమ జీవితములను భీమా చేయుచున్నారు. మన హైద్రాబాదు నగరమందే సుమారు ౧౦౦ భీమాకంపెనీ లుండవచ్చును. అందు స్వదేశీ భీమాకంపెనీలు కూడ నున్నవి. కాని యదేమివ్యామోహమో మేమెఱిగినంత మట్టుకు హైద్రాబాదు రాష్ట్రములో విదేశ భీమా కంపెనీలే చిరాయుష్మంతముగా వర్ధిల్లుచున్నవి. ఈ విషయమును గురించియే ఆచార్యరాయిగారు "ప్రతిహిందువును స్వదేశీ భీ.. కంపెనీలో చేరుట తనకు గౌరవమని భావించవలెను" అని సెలవిచ్చిరి.

దరిద్రనారాయణుడు తాండవమాడుచుండు నీ దేశమున, నీదేశదరిద్ర పౌరులను దృష్టియుందుంచుకొని ప్రతిధ్వనిసుదురు, నికమున్నైదెనను గమనించని నరవేస్తురని సమ్మెచున్నాము.

స్వదేశసంస్థానప్రజామహాసభ

ఈ మహాసభగూర్చిన ప్రకటన స్థలాంతరమున ప్రకటించియున్నాము. స్వదేశసంస్థానముల రాజకీయ విషయములకు సంబంధించిన సభలలో నింతకన్న ప్రాముఖ్యమైన సమావేశము వేరొకటిలేదు. ఈ సమావేశమునందు ప్రస్తుతము భారత దేశమును కలవరపరచుచున్న రౌండు టేబిల్ సభావిషయమున సంస్థాన ప్రజలేమి చేయవలయునో, ప్రజలకెట్టి హక్కులుండ వలయునో చర్చించబడును. మన రాష్ట్రమునుండి కొందరు ప్రముఖులు పోవుచున్నారని తెలియుచున్నది. అయినను అధిసంఖ్యాకులు ఇందుపాల్గొని మన రాష్ట్ర పరిస్థితులను వెల్లడించవలయునని కోరుచున్నాము

డివిజన్ ఆఫీసరు

ధర్మశర్మ బహాదరుగారు నాగరకర్నూలు డివిజన్ ఆఫీసరులుగ నియామితులైరి.

భాషాంతరీకరణశాఖ

ఈశాఖాధ్యక్షులగు ఇనాయతుల్లా గారి తమపదవికి రాజీనామనొసగియుండిరి. దానిని ప్రభుత్వమువారంగీకరించిరి. వారికి ఇనాం నివ్వబడును.

సేనా నాయకులు

భారత సేనానాయకులగు బర్డువుడుగారు సుదూరమునకు రాత్రికిపోయిరి.

డాక్టరు సప్రూగారు

వచ్చెడి వారికేసులో ప్రముఖ్య సభయందు వాదించుటకై డాక్టరు సప్రూగారు శీఘ్ర ఇచటికి రానున్నారని బుధవారమునాడు ప్రభుత్వసభలో పేర్కొనియున్నది.

బొంబాయి మిల్లులు

ఇటీవల బొంబాయి నగరమున మరిరెండు మిల్లులు మూయుటచే ౨౫౦౦ కొట్టికులు పనిలేక యున్నారు. ఈమిల్లులు యూరోపియను యజమానులవి సుమారు ఇంకను కొన్ని మిల్లులు మూయబడునని తలంచుచున్నారు.

అఫ్రీదీల దాడి

పెషావరునకు దక్షిణమున నున్న కోటలో ఈ నెల ౧౫ వ తేది రాత్రి అఫ్రీదీలు గుమిగూడిరి, పోలీసు వారికిని వీరికిని రాత్రియంతయు పోరుజరిగెను. ఇరుపక్షములనుండియు నూపలు ప్రేల్చబడెను. కొందరు కంటోన్మెంటుపై దండెత్తి వచ్చిరి. బాంబులు వేయుటవలన కొందరు అఫ్రీదీలు హతులైరి. మార్గమున నశిస్త్రమున ౧౫ వందల మనుష్యులు దండెత్తి వచ్చిరి. బాంబులు వేయబడెను.

స్థానిక వార్తలు

నిజాం ప్రభువుగారు

మహోన్నత వహించిన నిజాం ప్రభువుగారు రాబోవు దినములలో ఔరంగాబాదకు విచ్చేయుదురని తెలియుచున్నది.

అరాయిషు బల్దా ఇంజనీయరు

వీరికి ఇల్లుకట్టుకొనుటకుగాను రు ౭౦౦౦ లు అప్పుగ నిచ్చుట కంగీకరింప బడినది.

పురపాలకాధ్యక్షులు

సహాయాధ్యక్షులగు నవాబు ఇనాయతు జంగ్ బహదురు సెలవునుండి వచ్చిరి. వీరు రేపు చార్జి పుచ్చుకొనెదరు.

ఆంధ్రాభ్యుదయము

నల్లగొండ నివాసులును, దేశసేవా పరాయణులును, శైవమతస్థులును, అగు చిదిరెమఠం వీరభద్ర శర్మగారి సంవత్సరము కాశీయందు " వేదతీర్థ " యను సంస్కృత పరీక్షయం దుత్తీర్ణులైనారు. ఇంతవరకీ పరీక్షయందు ఆంధ్రు లెవరును గడతేరలేదని తెలియుచున్నది. శర్మగారు ఇట్టి పరీక్షయందు కృతార్థులగుటచే నిజాంరాష్ట్రమునకే గాక ఆంధ్రదేశ మంతటికిని కీర్తి దెచ్చిరని చెప్పవచ్చును.

పండిత రేవతి ప్రసాద శర్మగారి

యాగమనము

ఉత్తర హిందుస్థానవాస్తవ్యులును, ఆర్య (మంగళ) ప్రముఖులును నగు శ్రీయుత పండిత రేవతీ ప్రసాదశర్మ ఎం. ఆర్ ఏ ఎస్ గారు ఆంధ్రదేశ సంచార మొనర్చుచు తెనుగు నేర్చుచున్నారు. ౨౧ ఆగష్టు ౧౯౩౦ గురువారము సాయంకాలము బెజవాడ పాసెంజరు బండిలో హైద్రాబాదకు దయచేసెదరు స్టేషనులో వారి నెదుర్కొని స్వాగత మొసంగుటకు ఆర్య సంఘములవారు ప్రయత్నించు చున్నారు శేసం బాజారులోని ఉదయ భాను దేవాలయములోను రెసిడెన్సి బజారు సికింద్రాబాదు లాలాగూడలోను ఆర్య సంఘ సభలు జరుపుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి పండిత రేవతీ ప్రసాదుగారు తెనుగు సంఘముల యభివృద్ధికై నిరంతర కృషి సలుపుచున్న వారు. ఆర్య ప్రకాశిక ప్రకాశపత్రికా సంపాదకులుగా నుండి ఆర్య సంఘము లెక్కువాటియందు జ్ఞాన ప్రచారమునకై ప్రయత్నించు చున్నారు ,, ఆర్య సిద్ధాంతయం,, మున్నగు గ్రంథము లను ప్రచురించిరి వీరిరాక మనము హైద్రాబాదులోని ఆర్య సంఘముల యభివృద్ధికి తోడ్పడుగాక!

ఉపన్యాస సభ

నేడు సాయంత్రము ౬॥ ౩౦ గంటలకు ఆర్య సమాజ మందిరమున శాలీగ్రామ్ వైష్ణవాచార్యులు బి ఏ బి ఎల్ ,, భాగవత సప్తాహము'' గూర్చి యుపన్యసించెదరు

రేపు సాయంత్రము ౫ గంటలకు వివేకవర్ధని థియేటరునందు సనాతన ధర్మసంస్థ పక్షమున ,, శ్రీకృష్ణ ఉపదేశము'' గూర్చి ఉపన్యాసములు జరుగును.

శ్రీకృష్ణ జన్మోత్సవము

రేపు ఆదివారము నుండి వ్యారకు గురువారము వరకు నిం బ్రాహ్మణ ఉన్నత పాఠశాలలో శ్రీ బాలకృష్ణ భక్త సమాజము వారిచే శ్రీకృష్ణ జన్మోత్సవము జరుపబడును.

కీర్తిశేషులగు గుజ్జాల లక్ష్మయ్య యాదవగారు

ఆగష్టు ౮ వ తేదిన గుజ్జాల లక్ష్మయ్య గారు స్వర్గస్థు లైరని తెల్పుటకు మిగుల విచారించు చున్నాము వీరు స్వార్థరహితులై పెక్కు సంస్థలకు తమ స్వంతముద్రణాలయమున యాచితముగ అచ్చు వేయుచు కార్యములు చేయుచుండిరి వీరు నిజాంరాష్ట్ర యాదవమహాజనసభకు కార్యదర్శులై అభివృద్ధికి మిగుల పాటుబడిరి. పరమేశ్వరుడు వీరియాత్మకు శాంతి నొసంగుగాక!

బోలం వీరయ్య యాదవ

రాయబార ఫలితము

కాంగ్రెసు నాయక ప్రముఖులు రాజప్రతినిధి గారికి లేఖ వ్రాసినిచ్చిరి.

ఎరవాడ చెరసాలకు నెహ్రూ పండితులు కాంగ్రెసు కార్యదర్శియగు మహమూద్ సా॥ ను ఈ నెల ౧౩ వ తేది చేరిరి కదా! అచట ఆనాడు నాయకులకు సంభాషణ జరిగినది. తెల్లవారి మూడు గంటలకు డాక్టరు సప్రూ జయకరు గార్లు వచ్చిరి. స్త్రీల జైలునుండి శ్రీమతి సరోజినీదేవి గారిని తోడ్తెచ్చిరి. ౧౪ వ తేదినాడు ౫ గంటలు మాత్రమే సంభాషణ జరిగినది. అదే జైలునందు సర్దారు పటేలుగారుండుటచే వారుకూడ యీ సంభాషణలో పాల్గొనెదరని తెలియుచున్నది.

విఠలభాయి పటేలుగారు

వీరు బొంబాయి నగరమునందుపన్యసించుచు మహాత్ముడు మున్నగు నాయకులందఱును సంధిగోరుచున్నారనియు, కాని అట్టిసంధి గౌరవప్రద మైనదిగ నుండవలయుననియు, ప్రభుత్వమువారు సంధికై నుద్యుక్తులుగ లేరనియు, సైన్యముపై పరిపూర్ణ అధికారము లేనిది డొమినియన్ ప్రతిపత్తి వ్యర్థమని యు నొక్కిచ్చిరి.

ప్రతికూలభావములు

బొంబాయి సత్యాగ్రహ సంఘమువారు సంధి విషయమున చర్చించి, ప్రస్తుతము జరుగుచున్న రాయబారము సంపూర్ణ స్వాతంత్ర్యమునకు హానికరమైనదని అభిప్రాయ పడుచున్నారు. ఈసంఘము వారు లాహోరు కాంగ్రెసు సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానమును బలపరచిరి.

సప్రూ జయకరు గార్ల ప్రకటన

ఆగస్టు ౧౪ వ తేదిన డాక్టరు సప్రూజయకరు గార్లు మూడుగంటలకు కాంగ్రెసు నాయకులతో చర్చించిరి. గాంధి, నెహ్రూ పండితులు, వల్లభ భాయి, జయరాందాసు, సరోజినీదేవి గార్లు ఇందు పాల్గొనిరి. తెల్లవారి అనగా నిన్న ౧౧ గం॥ కూడ సంభాషణలు జరిగినవి. వీరు జైలువెలుపలికి చేలముఖములతో వచ్చిరని తెలియుచున్నది

నిన్న నాలుగు గంటలకు సప్రూజయకరు గార్లు ఈక్రింది ప్రకటన గావించిరి:—

మేము ఎరవాడ చెరసాలయందు కాంగ్రెసు నాయకులతో మూడుసార్లు సంభాషించితిమి. వారు తమ అభిప్రాయములను సూచించు మాకొక లేఖ వ్రాసి యిచ్చియున్నారు వారి అజ్ఞానుసారము ఆ లేఖను రాజప్రతినిధిగారికి అందచేయుదుము. అనంతరము వైస్రాయిగారితో సంభాషించెదము.

లాల్ దర్వాజ

(విలేఖరి)

శ్రీ వేదవ్యాస పుస్తక భాండాగారము

ఇది స్థాపించి నేటికి ౫ మాసములుగావచ్చినది. గ్రంథపాలిక నాగభూషణ శాస్త్రిగారు కార్యదర్శులుగ నున్నారు. వీరు శారస్వతప్రియులు జాగీర్దారులు విద్యాప్రియులు, యువజనులు కాబట్టి యీ గ్రంథాలయము మంచి స్థితిలో నున్నది. ఈగ్రంథాలయమునందు పత్రికలు ౨౦ గ్రంథము లున్నవి మొత్తము రాత్రులను తెప్పించు చున్నారు.

ఉపన్యాసములు

ఇచ్చట ప్రతి శుక్రవారము శాస్త్రి కొందరు యువకులు ఉపన్యాసము లిచ్చు చున్నారు

పద్మశాలీయుల యూరేగింపు

శనివారమునాడు అనగా శ్రావణ శుద్ధ ౧౫ సాయంకాలము ౭ గంటలు మొదలుకొని రాత్రి ౧౧ గంటలవరకు ఒక గొప్ప యూరేగింపు, జరిగెను ముఖ్యముగా పద్మశాలీ యువకులచే యీ ఉత్సవము జరుపబడుచుండెను ఈ యూరేగింపు నాలుగో బజారువరకు ప్రతి సంవత్సరము యిటుల జరుగుచుండును.

మంగళ సూత్రములు

(కృష్ణకుమార మిత్రులు, కొల్లాపురము.)

ఒకానొక సమయమందు బుద్ధభగవానుఁడు శ్రావస్తినగరమున నహాథపిండకుని జేతవనము వద్ద విహరించు చుండెను అప్పుడొక దేవత విశ్వాలకుల ప్రకాశమానముగ కలిగింపబడిన దీపింపఁ జేయుచు, బుద్ధభగవానుని సమీపించి దన మాకరించి, యొకస్థానమునఁ గూర్చుండెను. యీ దిగువ రూపమున వినయ పూర్వకముగఁ బ్రశ్నించె

భగవత్ప్రార్థన

అఖిలమర్త్యుల మనుష్యులు సుఖముఁ గోరి
శుభములెన్నియో నియు వల్కుచుందురిగాన
యట్టి శుభములయందు సత్యాధికమైన
శుభమదేదియో చెప్పుము, శుద్ధచరిత!

బుద్ధుని ప్రత్యుత్తరము

1· మూర్ఖులకు సేవఁ జేయుఁగఁ బూనరాదు
జ్ఞానులకు సేవ నొనరింపఁ జనును సతము
పూజ సల్పంగ వలయును బూజ్యతతికి
నిదియయుత్తమ మంగళం బెంచిచూడ॥

2. వాస మొనరింపఁ దగు, తగు వసతియందుఁ
బుణ్యముల్ సేయవలయు సద్బుద్ధిఁ గల్గి
యాత్మతత్వంబె యెప్పుడెంచఁగ వలయు
నిదియయుత్తమ మంగళం బెంచిచూడ.

3. సత్యమాడుట సత్కళా సార మెఱుఁగు,
టవినయంబుఁ గలిగి యుండుటయును, నేర్పు
పక్కలలరంగఁ బల్కుట భవ్యనీతి
యిదియయుత్తమ మంగళం బెంచిచూడ.

4. తల్లిదండ్రుల సేవింపఁ దలఁపవలయు
దారఁబుత్రాదులఁ బ్రేమఁ దనుపవలయు
కులహితంబగు కర్మలే సలుప వలయు
నిదియయుత్తమ మంగళం బెంచిచూడ.

5. దానధర్మముల్ సేయుట మానరాదు
బంధుజనులనుఁ జేర్మిఁ బ్రోవంగవలయు
దోషరహిత పథమ్మునే ద్రొక్కవలయు
నిదియయుత్తమ మంగళం బెంచిచూడ.

6. మోహ పాశములఁ జిక్క బుద్ధిగాదు
మద్యపానాది పాపముల్ మానుటొప్పు
ధర్మమేమర కెప్పుడు తగును సేయ
నిదియ యుత్తమ మంగళం బెంచిచూడ.

7. నహావమ్మ బుద్ధినివహించి నమ్ముదమున
మునులఁ దర్శించి మ్రొక్కి ముప్పొద్దు మ్రొక్కవలయు
విమల ధర్మంబులన్ని స్థాపింప వలయు
నిదియయుత్తమ మంగళం బెంచిచూడ.

8. వినయ గౌరవములను రూపింపవలయుఁ
గలిగినంతలోఁ దృప్తినిఁ గాంచవలయు
మేలుమఱవక ధర్మంబు వినఁగవలయు
నిదియయుత్తమ మంగళం బెంచిచూడ.

9. తపము, బ్రహ్మచర్యంబును, దప్పరాదు
సద్విధుల నాచరింపంగ జరగుఁ బుద్ధి
మోక్షమార్గంబు సాధింపఁ బూనవలయు
నిదియయుత్తమ మంగళం బెంచిచూడ.

10 లోక ధర్మంబులకుఁ జిక్కకొక యొడలని
చిత్తము చలింపకుండు, వాసిఁగని వాఁడె
శోకరహితుండై నిత్యంబు సుఖముఁ జెందు,
నిదియయుత్తమ మంగళం బెంచిచూడ.

11· అట్టిధర్మంబు లెవ్వాఁడు నాచరించు
వాఁడెపో, జయమును బొందు వసుధయందు
నెల్లవేళల సౌఖ్యంబు నేపుగ [illegible]
దియయుత్తమ మంగళం బెంచిచూడ.

గ్రామ సమాచారములు

కొంపల్లి

పటేలు పట్వారీలు దేవాలయము పూజ నాపివేయుట

(విలేఖరి)

ఇది అంబరుపేట [షర్కీ] తాలూకాలోని ఒక గ్రామము. ఇచ్చట సుమారు ఏడాదిక్రింద వర్తకసంఘ స్థాపిత మైనది. అప్పటినుండి ఇచ్చటి వర్తకులు వంతుల తంటాలు లేకుండా సుఖముగా తమకువచ్చిన లాభము అనుభవించుచూ సుఖముగా ఉన్నారు. సంఘము స్థాపన అయినప్పుడు కేంద్ర సంఘ ప్రచారకులగు శ్రీయుత ఉన్నవ వెంకటరామయ్య గారు వచ్చియుండిరి. వారు మరల రాకపోయినను వర్తకులు మాత్రము నెమ్మదిగానే యున్నారు. ఇది చాలా సంతోష మైన సంగతి.

శివాలయము

గడచిన మూడేండ్లనుండి దీనిలో పూజా పునస్కారములు జరుగుచుండెను. వర్తకులలో కొందరు స్వహస్త పరమస్తములతో ద్రవ్యము సంపాదించి దేవాలయము స్థితిని బాగు చేసికొనిరి. గడచిన చైత్రమాసమునుండి పూజా పునస్కారములు ఆగిపోయినవి. వర్తకసంఘమువారు ఖర్చులు యిచ్చి నైవేద్య దీపారాధనలు చేయించవలయునని యత్నించిరి. కాని పూజారి ఆపని చేయుటలేదు. ఎందువలననగా పటేలు పట్వారీలు నిర్బంధించుచున్నారట! పట్వారి నరసింహారావు గారు బ్రాహ్మణులు: వ్యాపారులు పటేలు రెడ్డిగారు. వీరిద్దరు హిందువులే, వీరు స్వంతద్రవ్యము పెట్టవలసిన పనిలేదు. గ్రామములోఉన్న దేవాలయమును ఆశోభా మాయించి పని జరుగకుండా చేయుటమువల్ల వీరికి ఇహములోను, పరములోను ఏపాటికీర్తి రాగలదో దైవమునకే ఎరుక. ఈ రోజులలో అనేకులు క్రొత్త దేవాలయములు, మసీదులు కట్టించి బాగుచేయించు చున్నారు. ఈ గ్రామములోని ప్రభువులు—పటేలు పట్వారీలు—దేవాలయము మూయించినారు. ఎంత విచిత్రము. వీరికి ద్రవ్యాశచేత ఇట్లు చేసినారనిన్ని యాత్రికులు ఇస్తే పూజ చేయనిస్తామని అంటున్నారని వదంతి. నిజము దైవమునకెరుక! ఈశ్వరుడు వీరి మనస్సుల లో ప్రవేశించు గాక!

పాఠశాల

గ్రామములో ఒక ఖాన్గీ బడి ఉన్నది. ప్రభుత్వమువారు పరాయణము చేస్తే బాగుండును. కాని స్థళముగు ఇలాకా గదా!

వీరపాలెము

ప్రజాహిత సంస్థల స్థాపనము

(విలేఖరి)

ఈ గ్రామము మిర్యాలగూడెము తాలూకాలో చిట్ట చివరకు కృష్ణానదికి మూడుమైళ్ళ దూరమున నున్నది. మూసీనది కృష్ణానదిలో కలియుచోటికిని ఈ గ్రామమునకును సుమారు 3 మైళ్ళ దూరముగలదు. ఇచ్చట రెండుమూర్లు యిండ్లు గలవు, ఇచ్చట దాదాపు అన్ని కులములవారికిని [illegible] గలదు. కనుక ఇచ్చట కొక రైతు సంఘమును జనులు ఏర్పరచుకొనవలెనని యుండగా, ఇచ్చటికి రెండు మైళ్ళ దూరమునయున్న అడవిదేవులపల్లి పోలీసు స్టేషనుండి హెడ్కానిస్ట్రేబులు జవానుతో వచ్చిరి. వారును సభలోనుండి పూర్తియైన తరువాత వెళ్ళిరి. ఇది 31 వ తారీఖునాటి కథ

మరునాడు

వారు మరికొందరు జవానులను వెంటగొని పహారాకై ప్రవేశమునకు వచ్చి విచారించిరి. వెంటనే వారికి సభ జరుగుట క్రమమాయని సంశయము తోచెను. జిల్లా తాలూకు దారులకు అంగీకారము అవసరమేమో అని సందేహము తోచెను కాని అది బహిరంగసభకాదు కనుక అట్టి అంగీకార మవసరము తోచలేదని నెమ్మదితో వెళ్ళిరి.

పైయిత్తు మువాద

ఈ గ్రామములో రైతుసంఘమును, వర్తక సంఘమును స్థాపితము లైనవి. గ్రంథాలయము కూడ ఏర్పడినది. ఆంధ్ర దినపత్రిక గోలకొండ మున్నగు పత్రికలు తెప్పించవలయు నని నిర్ణయించుకొనెను. [illegible]

ఉద్దేశించిరి. ప్రభుత్వమువారి యనుగ్రహముచేత నిట్టి మంచి సంఘములు స్థాపితములైనవని సంతసించిరి. ఆనాడు అచ్చట నుండిన

కేంద్రసంఘ

ప్రచారకుడగు శ్రీయుత ఉన్నవ వెంకటరామయ్య గారు గ్రామస్థులకు మంచి యుపదేశములు సల్పి, సంఘముల స్థాపించుకొను పద్ధతులను బోధించిరి. రైతు సంఘము వారు కేంద్రసంఘముయొక్క అంధ్రవిధికి రు ౨౫ లు విరాళ మొసగిరి. సంఘమునకు మొత్తం ౨౦౦ మంది మెంబర్లు చేరిరి. రు ౩-౨౫ లు మూలధనము ప్రోగైనది. ఇది శుభారంభము

బస్వాపురం

(విలేఖరి)

ఈ గ్రామము కరీంనగరం తాలూకాలో చేరినది. తాలూకామండల స్థానమునకు ౩౦ మైళ్ళదూరమున్నగలదు.

పాఠశాల

ఇచ్చట పూర్వము ప్రాథమిక పాఠశాల యుండెను. సుమారు మూడు సంవత్సరముల క్రితము పాఠశాల అభివృద్ధి ముఖమున లేదని దీనిని లోకలఫండు జడీములో మార్చిరి. పాఠశాలకు సొంత భవనము లేదు. ఇరువురు ఉపాధ్యాయులును ఒక చప్రాసీ గలరు. పాఠశాల బాలుర సంఖ్య ౭౦. మాతృభాష యందే శిశుతరగతి మొదలు మూడవ తరగతి వరకు విద్య గరపబడు చున్నది. ప్రజలు విద్యాను రంజకులు గారు, ప్రజలలో విద్యా ప్రబోధమునకై ప్రధానోపాధ్యాయులగు మౌల్వీ మహమ్మదుమురవా వోద్దీను సా॥ వారిసహాయోపాధ్యాయులును ప్రత్యేకముగా రాత్రిపాఠశాలను ఇతర వృత్తుల బాలుర విద్యా సౌకర్యమునకై గత బహమన్ నెల నుండి ఆమర్దామువరకు జరిపిరి. కాని ప్రజల సానుభూతి లేనందున అంతటితోనె అంతరించెను.

గిర్ని మందిర నిర్మాణము

శ్రీయుత తాండ్ర నారసింహారెడ్డి గారికి విద్యుత్గిర్ని స్థాపించుటకు ప్రభుత్వ అనుమతి కోరికినది. శ్రీరెడ్డిగారు గిర్ని స్థాపించుటకై మందిర నిర్మాణము చేయించు చున్నారు.

గ్రామస్థితి

సుమారు రెండు వత్సరములనుండి పుర ప్రముఖులలో అంతః కలహములు ఆరంభమైనవి. ఉభయులును కొట్టుక లేక్కరి. వారిలో బాలవరకు శ్రీయుత తాండ్ర నారసింహారెడ్డిగారిపై పుడను, కొందరు శ్రీయుత తడికిన రాజారెడ్డిగారిపై పుడనుగలరు కలహమునకు పూర్వము శ్రీయుత తాండ్ర నారసింహారెడ్డిగారు ప్రజల పాలిటి యమునివలె నుండిరని ప్రతీతిగలదు. అట్టి ప్రజలు కొందరు ఈ కలహమువల్ల ధైర్యమవలంబించి తమకష్ట విస్తారములను ప్రభుత్వము వారికి నివేదింపు కొన సాహసించిరి. ఇటీవల కొందరు ప్రజలు అప్పీలుతాలుకువారు సా॥ గారి వద్దకముకగల ఇబ్బందులను విన్నవించి న్యాయము ప్రసాదింపుమని కోరిరి. ప్రభుత్వవారు వాన పెట్టుకేలునో చూడవలసి యున్నది.

సుంకర్లస్థితి

దొరతనమువారు సుంకర్లు చేయుటకై ఇనాములు ఇచ్చిన సంగతి సర్వజన విదితము. కాని ఇచ్చటి సుంకర్ల ఇనాములు ప్రజల అధీనములో గలవు. సుంకర్లు వీనినుండి లాభము పొందుటలేదు. ఈకలహము ఆరంభమునుండి వారికి గ్రామములో దొరకు భిక్షముగూడ దొరకుటలేదు. తమ ఇనాములు ఇప్పించుటకై సుంకర్లు తహసీలుదారు సా॥ వద్ద విన్నవించు కొనిరి ఫలితము లేలేదు.

గ్రామోద్యోగుల చర్యలు

భాగవతము మురహరి అనువొక రైతువద్ద గతవత్సరములలో కొంతసిస్తు వసూలుచేసి పటేలు పట్వారీలు పావతీ రసీదుఇచ్చిరి పేత్వారిలో జరియామున్నాడను చేసినందున దొరతనమువారు ఇప్పుడు తావానుకొన్ని భూములకు విధించిరి. రైతు వద్దవసూలు చేసినసిస్తును తాము అనుభవించి పర్యాయపు పంపక సేత్వారి ననుసరించి కొగదములలో మాఫీ అమలుచేయించుచుండిరి. ఇటీవల తావాను వ్యాఖ్యలు చేయగలందుకు పటేలుపట్వారీలు మురహరితోననగా వారిదు ఇదివరకు పావతీపైన ఇచ్చిన రసీదును తహసీలుదారు గారికి చూపి ఇప్పుడుమరల తావానువసూలు చేయుట అక్రమమని దరఖాస్తు పెట్టుకొనెను తహసీలుదారుగారి ఆజ్ఞప్రకారము తావాను రైతేఖలాజావాలో ఖాలుచేసి రసీదుపొందెను ఈవిషయములో తహసీలులో అభియోగము జరుగుచున్నది.

చెరువుపల్లి

గ్రామాధికారుల దురాశ. ప్రజలవిన్నపము

(ఒక లేఖరి)

ఈ గ్రామము మిర్యాలగూడెము తాలూకాలోగలదు. ఇంతకు పూర్వమిచటయున్న పోలీసు అమీను సా॥ వలన రైతులకు అనేక కష్టములు జరుగుచుండెను ప్రస్తుతమువచ్చిన అమీనులగు శేఖరరెడ్డి గారివలన వారిఆపదలు తొలగి పోయినవి. అమీను గారు బహుశ్రద్ధతో పనిచేయుచున్నారు పూర్వమున్న వారు భోలానుచేసిన కొన్ని మొకద్దమాలకు పునర్విచారణచేసి రైతులకు న్యాయము ప్రదిసాంచినారు.

గ్రామాధికారులు

పటేలు పట్వారీలకలిసి ఇచటి అదిహిందువుల పేరనున్న చెరువుక్రింది తరి భూమిని తమబంధువుల పేర పట్టాచేయించుకొనిరి ఇదిఆదిహిందువులకు ఈసంవత్సరమే తెలిసి పటేలుపట్వారీలు యిచ్చినపత్రములు దాఖలు మన్నాటకు ప్రయత్నించ కోర్టుకు వచ్చిరి వీరుపూర్వమువలె భూమిని సేద్యంచేసి యున్నారు వీరుతహసీలులో దరఖాస్తు పెట్టిరి తహసీలుదారు సాఆదిహిందువుల తరపు ఫైసలాచేసిరి ఇప్పుడు ఈవిషయమున అదాలతు లో దావా జరుగుచున్నది.

ప్రజల విన్నపము

ప్రస్తుతము మాతాలూకాయందును అమీను సా॥ మరియు స్వయం తహసీల్దారుసా॥ మున్సిఫు సా॥ను, ఇందలో నెమ్మద్యితో పనిచేయుచున్నారు. ఇందువలన రైతుల కష్టములు తొలగిపోయి గ్రామాధికారుల పన్నాగములు [illegible] కనుక మాలు న్యాయము పొంది కొన్నాళ్ళ అన్యాయములు గమనించెదరా?

హిందూ ముస్లిం తగవు

కక్కూర్ [గ్రామము]లో హిందూ మహమ్మదీయుల నడుమ స్వల్ప విషయముపైనే కలహము పొడసూపి ఘోరస్వరూపము దాల్చెను. ౧౨ గురు చనిపోయిరి ౧౫౦ మందికి గాయములు తగిలినవి. ౨౦౦ మంది అరెస్టు చేయబడిరి ౧౭౦ మంది పెద్దనుండి [illegible] పోలీసువారు కొనసాగించుచున్నారు.

రెడ్డి వసతిగృహ వార్షికోత్సవము

రెడ్డివిద్యార్థి వసతిగృహ వార్షికోత్సవమును, రెడ్డి గ్రంథాలయ ప్రవేశోత్సవమును మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహాద్దూర్ యమినుస్సల్తనత్ సదరె ఆజమ్‌గారి యాజమాన్యమున ఈ ౧౩౩౯ ఫసిలి ఆబాన్ నెల ౭,౮ తారీఖులలో [భాద్రపద బ॥ ౪,౫లు] జరుప బడును. ఆదే సమయమున రెడ్డిహాస్టలు యొక్కయు, రెడ్డిజన సంఘము యొక్కయు క్రొత్త ఎన్నికలు జరుగును. మరియు రెడ్డిజనసంఘ నిబంధనలు ఆమోదింప బడును. కావున రెడ్డిజనసంఘ సభ్యులగు మీరు తప్పక పై తారీఖులందు రెడ్డిహాస్టలునకు దయచేసి మమ్ము ననుగ్రహింతురని మనవి. సభ్యు లందఱకును భోజన వసతు లేర్పాటు చేయబడి యున్నవి. ఈ యుత్సవము రెడ్డి కందరికిని సంబంధించిన విషయము కావున ఎన్ని పను లున్నను తాము అవకాశము కలిగించుకొని తప్పక విచ్చేసి తమ జాత్యభిమానమును వెల్లడింతురని కోరుచున్నాము. అనేక రెడ్డి సోదరులు విచ్చేయు చున్నారు.

ఇట్లు విధేయుడు,
జనరల్ సెక్రటరీ.

దేశీయ సంస్థానముల మహాసభ

బెంగుళూరులో ౩౦, ౩౧ ఆగస్టు ౧౯౩౦ తారీఖులలో—అనగా ౪౫, ౪౬ మొహరం తారీఖులలో ఒక కాన్ఫరెన్సు జరుగబోతున్నది దానికి హిందూ దేశములో ఉన్న దేశీయరాజ్యముల తరఫున ప్రతినిధులు వస్తారు ఈ సభలో దేశీయ రాజ్యములవారికి ఏమేమి కష్టములు వున్నవో చర్చించి తీర్మానాలు చేస్తారట! అందుకనే ఈ సభ ముఖ్య మయినదే కదా

*   *   *   *

ఈ మహాసభకు ప్రొఫెసర్ జి ఆర్ అభయంకరుగారు. పూనా కాలేజిలో ఉపన్యాసకుడు అధ్యక్షుడుగా ఉంటారట ఈయన దేశీయరాజ్యములలో ఒక చిన్నదైన సాంగ్లీ కాపురస్థుడు ఎల్ ఎల్ బి ప్యాసై వకాల్తు చేస్తున్నాడు దేశీయ సంస్థానముల సంగతులు, మన దేశీయప్రభు మహాశయుల సంగతులలో అమూలాగ్రం ఎరిగినవాడు ఈవిషయము లో ఈయన వ్రాసిన ఒకగొప్ప పుస్తకమే వ్రాసినాడు ఎన్ని సార్లో మనవంటివాండ్ల కష్టాలనుగూర్చి ఉపన్యాసాలు చేసినాడు మాంచిప్రజ్ఞ కలవాడు; అభిమానము కలవాడు!

*   *   *   *

సభలో విషయములు రాజ్యాంగ సంబంధమయినవి:— "రాజ్యాంగ" మనేసరకు భయపడ వలసిన పనిలేదు! అవిమనకు అవసరములే అందులో మనదేశంలో వాండ్లు మక్కువగా వాటిని తెలుసుకోవటం మంచిది ఎందుకనగా మన దేశములో అటువంటి సభలు జరుగవు అవనా ప్రభుత్వ మువారు సభలు చేసుకోవటమునకు సెలవు సాధారణముగా యివ్వరుకదా అందులోనూ రాజ్యాంగ సభలంటే అసలే ఇవ్వమంటారు! ఇదివరకు రెండుమూడుసార్లు అట్లా అవ్వా [illegible] ఎన్నటికన్నా ఈ రాజ్యములో కృతయుగము [illegible] జేమో అప్పుడు సెలవు ఎమయిన ఇస్తారో ఏమో కాని [illegible] లేదు; లేదు; లేదు!!

*   *   *   *

[illegible] "ఎందుకీ తుర్రయ్యా" అని అడంగటి చెబుతాను. రాజ్యాంగ విషయము లు బాగుగా తెలుసుకొని, ఆలోచించి వెనుకముందు చూచి చర్చించకపోతే గందరగోళము అవుతుందని ప్రభుత్వము వారికి భయము ఏదైనా గందరగోళము అయి ప్రతిష్ఠించడేటాలో అయినప్పుడు గా యిక్కడకూడా బహిష్కారాలు సత్యాగ్రహాలు మహాయ విశాలదళాలు కాకనో ఉద్యమాలు వస్తావేమో అని వారికి— మన—న్యేమము కోరకేమని సుఖముకోరకే—పాపము మనదేమి [illegible] కనుకనే మనము బెంగుళూరి సభకుపోయి రాజ్యాంగ [illegible] బాగుగా నేర్చుకొనివచ్చి అనుభవము సంపాదించితే ఆతరువాత—మనవాండ్లుకూడా నేర్చుకొని వచ్చినారుకదా అని సంతోషించి మనకుకూడా అటువంటి సభలు చేసికొన మని సెలవిస్తారు మన శుశ్రూష చేసినట్టే గాని చమవులో అరితేరినవారముకాము ఇతర ప్రాంతీయుల వాండ్లుకూడా ఆ [illegible] కాంగ్రెసులనూ కాన్ఫరెన్సులనూ పోయిపోయి మెసూరు రాజ్యము ప్రజలుకూడా సిగ్గుతెలిసారు కనుకనే మైసూరు ప్రభుత్వమువారు తమ ప్రజలను గౌరవంగా చూస్తారు!

*   *   *   *

ఎట్లాఅంటూరా? చూడండి: మయిసూరు దివానుగా రు రౌండుటేబిలు సభకు పోవలసినవారుకదా ఆయన ఎంచే

జాబులు

మ. రా. గోలకొండ పత్రికా సంపాదకులు గారికి
అయ్యా!

రాజకీయశాఖ (మహకమెసియాసియాత్) కార్యాలయ మందు తేది ౨౦వ రబ్బియు సవ్వలుకు సరియగు ౧౦వ మొహరు ౧౩౩౯ సా॥ శనివారము నాడు రాజకీయ శాఖ కార్యాలయ మునకు సంబంధించిన యున్నతోద్యోగుల తరఫున "మిలిసు మెలాదు" మేలాదుత్సవము జరిగెను. ఖురాన్ పఠన ముగింపుతో సాయంత్రము గం ౩½ంకు సభ ప్రారంభమగును. కొన్ని సంవత్సరమునుండి మతమునకు సంబంధమగు ఇట్టి ఉత్సవములు ప్రభుత్వ కార్యాలయములయందు జరుగుచుండుట లేదు. కానియిప్పుడు రాజకీయశాఖవారు పునరుద్ధరించి నందులకు ప్రశంసనీయులు. ఈ కార్యాలయములందు గల హిందు మతస్థులు కూడ రావోత్సవగణపతి యుత్సవము జరుపవలయు నని కుతూహలపడు చున్నారు ఆ వైపునకును సమదృష్టి గల ఉన్నతకార్యకర్తలగారు ఆజ్ఞ నొసంగెదరని నమ్ముచున్నాము.

ఇట్లు
ఒకనగరవాసి

—

ఊలసంఘములు; మాస్టరులు

అయ్యా!

బెంగుళూరు నగరమునందు పురపాలకసంఘం వారి యాజమాన్యమున బాలబాలికలకు ఉత నేర్పుటకే యేర్పాటుచేయబడిన వని తెలియుచున్నది ఈతకూడ వ్యాయామములో చేరినదే కదా? ఇంతియ కాక అచటి పురపాలకసంఘమువారు నేర్పరులగు మాస్టరులను ఇందుకే నియమించినారు. వీరికి పురపాలకసంఘమునుండి వేతనములు నొసంగుచున్నారు.

మన హైద్రాబాదునందు సమీపములో మంచిచెరువు "హుసేన్‌సాగరు" కలదు. కనుక యీవిషయమున వ్యాయామ శాఖాధ్యక్షులు శ్రద్ధవహించి ప్రభుత్వమువారికి సూచించిన బాగుగనుండ గలదు.

ఇట్లు
ఒక ఉతకాడు.

—

సీవాడు ౧౯౩౦ ఆగష్టుమాసం రౌండు టేబిలు కాన్ఫరెన్సు సంబంధమయిన విషయములలో తనతో చర్చించటానికి అభిప్రాయ మియ్యటానికి మయిసూరు రాజ్యములో ఉన్న ప్రజానాయకులను ఆహ్వానించారు. ప్రజలమీద గౌరవం ఉండబట్టేకదా!

*   *   *   *

మన రాజ్యమునుంచికూడా రౌండుటేబిలు సభకు అధికారులు పోతున్నారుకదా వారేమయిన ప్రజానాయకులను మాట్లాడించినారా? పిలిచినారా? అడిగినారా లేదు అప్పులు లేదు ఎందుచేత? మనరాష్ట్రములో అధికారులకు ప్రజాభిప్రాయముమీద గౌరవములేదు నాయకులమీద నమ్మకం లేదు నమ్మకమువెట్లా కలుగుతుంది? మనము రాజ్యాంగ విషయాలు బాగా నేర్చుకుంటే కలుగుతుంది! ప్రస్తుతము అవి నేర్చుకోటానికి ఉపాయం బెంగుళూరుసభకు పోవటమే!!

ధాన్యపుధరలు

ప్రాచీనకాలపు ధరలకును ప్రస్తుతధరలకును భూమ్యాకాశభేదము గలదు

మువల్మాను రాజులలో అల్లీవంశీయుల్ ఉత్తర హిందూస్థానమును పాలించినారుకదా వారి కాలమున ధాన్యపుధర లీవిధముగనుండెను. ఆ కాలపునాటి రాగినాణెమును జీతల్ అని యందురు. ఇది ఇప్పటి పైసకన్న కొద్దిగ హెచ్చు నుండెను. అప్పటి మణుగుకు ౪౦ సేర్లు:—

ఒక మణుగు	గోధుమలు	౭½	జీత
,,	మినుములు	౪	,,
,,	మొక్కజొన్నలు	౫	,,
,,	బియ్యము	౫	,,
౩ సేర్లు	బెల్లము	౧	,,
౨ సేర్లు	నెయ్యి	౧	,,

అక్బరు చక్రవర్తికాలమున ఈవిధముగ నుండెను

	మణుగు	రు	అ	పై
గోధుమలు	,,	౦	౪	[illegible]
పెసరపప్పు	,,	౦	౭	[illegible]
సజ్జలు	,,	౦	౫	
బియ్యము	,,	౦	[illegible]	
చక్కెర	,,	౧	౨	[illegible]
పసుపు	,,	౦	౬	[illegible]
నూనె	,,	౦	౧౦	[illegible]
ఉప్పు	,,	౦	౬	[illegible]

ఔరంగజేబు చక్రవర్తికాలమున నీవిధముగ నుండెను:—

గోధుమలు	మణుగు	౧	౪	[illegible]
యవ్వలు	,,	[illegible]	౩	౩
జొన్నలు	,,	౦	–	౩
సన్నబియ్యము	,,	౧	౫	౦

ఈస్టు ఇండియాకంపెని కాలమున అనగా భారత స్వాతంత్ర్య ప్రథమయుద్ధమునకు పూర్వము మూపాయికి గోధుమలు ౩౯ సేర్లును, శనగలు ఒక మణుగు ౧౯ సేర్లును విక్రయింప బడుచుండెను.

స్వదేశసంస్థాన ప్రజలమహాసభ

ఈమహాసభా బెంగుళూరు పట్టణమున ఆగస్టునెల ౩౦, ౩౧ సెప్టెంబరు ౧ తేదులయందు జి. ఆర్. అభయంకరుగారి యాజమాన్యమున జరుగును. ప్రతినిధుల రుసుము ఒకరూపాయిమాత్రమే. ఆహ్వాన సంఘసభ్యుల రుసుము రు.౫లు ఇతర దేశములనుండి వచ్చువారికి భోజనవసతులు చేయబడును. ఇందుకుగాను దినమునకు రు౧-౮-౦ ఇవ్వవలయును. ప్రేక్షకులలో రెండుతరగతులు గలవు మొదటి తరగతివారికి రు ౧. రెండవ తరగతి వారికి అణాలు ౮. వివరములకును బసముున్నగు[illegible] పత్రికలకును ఎం. పి. సోమశేఖరరావు, డబ్ల్యు. ఎచ్. హనుమంతప్ప, ఎస్. ఎక్. ఎం. రజవి, ఎం. సీతారామశాస్త్రీగార్లు. గౌరవకార్యదర్శులకు వ్రాయవలయును.

ఆరాయిష్‌బల్దా వారి నూతన గృహములు

ఇకముందు అద్దెలు హెచ్చింప తలచుట

ప్రభుత్వమువారి అద్దె ఇండ్లయందు తగు సౌకర్యములు లేవు. నీటి కొళాయిలు లేవు. అయినను ముందు మొదటి తరగతి ఇంటికి రు ౧౦లును, రెండవ తరగతికి రు ౬లును, మూడవ తరగతి నింటికి రు ౧ అద్దె నిర్ణయించ నున్నారు.

ఒక మూడవ తరగతి యిండ్లయందే బీదలుండెదరా? ఒకబీద కుటుంబమునందు ౧౦ మంది యున్నచో మూడవ తరగతి యింటిలో నుండగలరా? ప్రజల ఆరోగ్యమునకు తగని సిమెంటు గృహములేల కట్టబడు చున్నవి?

ఇంతవరకు నియమ విరుద్ధముగ జరిగిన పనులకు బాధ్యులెవరు?

(ఒకనివాసి)

ఆరాయిష్‌బల్దా కార్యస్థాన మేర్పడి నప్పటినుండి హైదరాబాదు పట్టణప్రజాదులు వదల్పబడుటయేగాక పాడుబడియున్న నాంపల్లి మలక్‌పేటలందు చిన్న గృహము లుకట్టబడి సామాన్య గృహస్థులకీయ్యబడుటచే మన ప్రభుత్వమువారి కెంతయు వందనీయులు ఇంతవరకు మొదటితరగతి యిండ్లకు రు ౬-౭-౦ రెండవతరగతి యిండ్లకు రు ౩-౬-౦ మూడవతరగతి యిండ్లకు రు ౧-౧-౨- చొప్పున ప్రతిమాసమునకు అద్దెకీ కొనుచున్నారు. కాని యిక ముందు తరగతుల యిండ్లకు క్రమముగా రు ౧౦/, ౬/, ౧/- తీసికొనెదరనియు ఈ విషయము ఆరాయిష్‌బల్దా కమిటీవారిచ్చుతీసినిర్ణయింది ప్రభుత్వ కార్యనిర్వాహక సభయొక్క ఆలోచనలోనున్నదని వినుచున్నాము దీనివలన ప్రజలలో చాల అసంతృప్తి వ్యాపించియున్నది ఇదివరకు కొన్ని సభలు జరుపబడియున్నారు కాని కార్యసాఫల్యత కలుగకపోవు అను క్రొత్తఅద్దెల నియామకము అనతికాలములోనగుననియు వదంతి ప్రబలియున్నది

అద్దెలపెచ్చించు విషయమాలోచించుటకుముందు ఈ క్రొత్తయిండ్లలోని సౌకర్యములను వివరించుచు ఆయాసుకూలము లనుగూడ చూపవలసియున్నది

మొదటితరగతి యిండ్లలో మూడుగదులును ఒక వరండాయున్నను గదులలోనికి కావలసినంత గాలి పోకుండుట వలన ఒక కాలుమాత్రమే యొక్కువ యుపయోగములోనున్నది రెండవతరగతి యింటిలోనున్న ఒక గదిమాత్రముమాత్రమే ఒక చాలుగటే ప్రమసుష్యుడు దానిలో విశ్రమించుటకు శాధ్యకేదు వంటయిల్లు మిక్కిలి చిన్నదిగనుండి తక్కిన యింటితో సంబంధము కలిగియుండకుండుటచే వండవానలచే చాల యిబ్బంది కలుగుటయేగాక మొత్తము స్థలముకూడ చాల తక్కువగానుండుటచే ఒక అంటుమనుష్యులకంటె హెచ్చుమందికి వాసయోగ్యముగాలేదు మూడవతరగతి యింటిలో ఒకటియేగది యొకచూరమందునుండి దానికి అతిసమీపముగా పాకీదొడ్డియుండుటచే హోటలులో భోజనముచేయు విద్యార్థులకుమాత్రము అనుకూలముగా నున్నది

మొదటి రెండవతరగతి యిండ్లకు వరాండాలులేయును ద్దేశించి వాటికై గోతులత్రవ్వి కొన్ని వత్సరములైనను నేటికి ఎనుబదిపాళ్ల యిండ్లకు వరాండాలు లేక ప్రజలు యిబ్బంది పడుచున్నారు ఏయింటియందును నీటిగొట్టములు లేకుండుటచే బజారులలో నచ్చటచ్చటనున్న నీటిగొట్టముల వద్ద గంటలకొలది నిలువబడి అచ్చటికివచ్చు నానావిధ ప్రజలవలన కలుగు యిబ్బందులుచెప్ప వలనుకాదు కూరగాయలమార్కెట్టు ఒక నిర్ణీతస్థలములో ఆరోగ్యకరమైన పద్ధతి ననుసరించి లేకపోవుటచే ప్రజలకష్టములు వర్ణనాతీతములు

ఇప్పుడు ఆరాయిష్ బల్దావారు సిమెంటు యిండ్లను కట్టుటకు ఆరంభించినారు. ఆయిండ్ల యిబ్బందులు వాటిలో నున్నవారికే తెలియును. ఎండకాలములో నత్యుష్ణమువలన నిలబడ మానుటయు, శీత వర్షకాలములో మంచు బిందువులు పడుచుండుటచే గజగజ వణకుచు నరములు గుంజుకొనుటయు తటస్థించుచున్నది

కట్టబడిన యిండ్లు యిట్టి యిబ్బందులతో నసంపూర్తిగా నుండగా, ఆరాయిష్‌బల్దావారు. పురోద్యానవనము వైపు కొంతస్థలము నాక్రమించి క్రొత్తయిండ్లను కట్టించుచున్నారు. ప్రారంభించిన పనిని పూర్తిచేసి క్రొత్తదాని నారంభించుట సమంజసముకదా!

పైన చెప్పబడిన యిబ్బంది లెటులున్నను, ఈ సర్కారువారి యిండ్లవలన, ప్రైవేటుయిండ్లలో నున్నపుడు గృహ యజమానులు గడియగడియకు వద్దకు వచ్చి గుటయును నీటికిరూటికి యిండ్లను ఖాళీ చేయవలయునను నోటీసుల బంపుటయు మొదలగు కృత్యములనుండి పేదజనులకు విముక్తి కలిగినదని ఒప్పుకొనవలసి యున్నది

ఇప్పుడు అద్దెల పెంచుటకు ఈ క్రింది కారణముల నూహించుచున్నారట!

[౧] గృహములు బీదవారలకై కట్టబడినవి కాని వందలకొలది జీతములు తెచ్చుకొనువారు వానిలో నివసించుచున్నారు.

[౨] ఇదేమాదిరి ప్రైవేటు యిండ్లకు సర్కారి యిండ్ల కంటె హెచ్చుగ అద్దె వచ్చుచున్నది.

[౩] కనుక మొదటి, రెండవ తరగతి యిండ్ల అద్దెలు పెంపుచేసి, నిజముగా బీదవారిచే నాక్రమింప బడియున్న వసూలుచేయబడుచున్న మూడవతరగతి యిండ్ల అద్దెను ౧-౧-౨-౦ నుండి ఒకరూపాయి చేసిన ప్రభుత్వమువారి యుద్దేశ్యము నెరవేరును.

ఈకారణములు స్థూలదృష్టితో చూచినను సమంజసముగా లేవని చెప్పవచ్చును.

౧. వందలకొలది జీతములు సంపాదించుకొనువారికి ఇండ్లనిచ్చినదెవరు? ఇచ్చిరేయైనను, వారినుండి యిండ్ల తీసికొని పేదవారికి యియ్యకూడదా! ఇంటిలోనున్నవారు వందలకొలది అద్దె బకాయిల నుంచినను ఊరకొనినదెవరు? ఈ బకాయిల నిటులనుంచి రొందరితో చెప్పకనే పలాయనమొనరింప, అబకాయి నిచ్చినవారికి ఏవిమర్శ లేకుండ నిండ్లనిచ్చినదెవరు, సిఫార్సులమీద నిండ్లనిచ్చుచున్న దెవరు? నియమిత విరుద్ధముగా యిటుల జరుగుటకు ఆరాయిష్‌బల్దా యుద్యోగస్థులు బాధ్యులు కారా?

౨. ప్రభుత్వమువారు పేదజనులకు సహాయము చేయదలచుకొన్నప్పుడు ప్రైవేటుయిండ్లతో పోల్చి చూచుట అవసరము. కాముపెట్టిన మూలధనమునకు తగువడ్డీ వచ్చి, పేదజనులు ఆరోగ్యవంతులుగా నుండుటయే సర్కారువారికి లాభము. దీనివలన కలరా మొదలగు వ్యాధులకు వ్యయము కలుగకుండుట ప్రభుత్వమువారు లెక్కలలో చూచుకొనవలయును.

కాలమాన నివేదిక

వర్షము

అగస్టునెల ౯ వ తేదీ కంతమగువారమున రాష్ట్రమంతటను వర్షము కురిసినది. అంతయు కలిపి సగటున ౨.౨౬ ఇంచులు తెలంగాణాలో వర్షము బాగుగ కురిసినది.

పైరులు

ఖరీపు పైరులు కలుపుతీయు చున్నారు. కాని కొన్ని చోట్ల వర్షము లేనందున వాడుచున్నవి ఆదిలాబాదు కరీంనగరు జిల్లాలలో కీటకములవలన నష్టము కలుగుచున్నది వరి నాటు వేయుట పైరుకు బాగాయున్నది

మేత: నీరు

మరాట్వాడీ జిల్లాలలో సరిపడునంత, ౯ జిల్లాలలో మేతకరవుగ కలదు. కాని బీదరు జిల్లాలో సరిపడునంత చాల కలదు.

పశువ్యాధి

పశువ్యాధి ౫ జిల్లాలలోను వ్యాపించియున్నది.

ధాన్యపు ధరలు

గోధుమలు, బియ్యము, జొన్నలు జిల్లాలలో రూపాయికి ౫, ౭౪, ౧౨ సేర్లు విక్రయింపబడినవి.

వర్ష వివరము

ఈవారములో సగటున వర్షము దిగువవిధముగ కురిసినది:—

హైదరాబాదు నగరము	౩.౦
అత్రాఫ్‌బల్దా	౦.౧౨
ఔరంగాబాదు	౨.౪౨
బీడు	౧.౧౨
పర్భని	౧.౭౦
నాందేడు	౨.౪౫
గుల్బర్గా	౨.౩౦
రాయచూరు	౦.౩౭
ఉస్మానాబాదు	౧.౮౪
బీదరు	౨.౯౭
మెదకు	౨.౨౮
మహబూబునగరు	౯.౭౫
నల్లగొండ	౦.౬౦
నిజామాబాదు	౪.౪౭
వరంగల్లు	౨.౫౫
ఆదిలాబాదు	౪.౨౩
కరీంనగరము	౨.౪౬
మొత్తము సగటున	౨.౨౬

వర్షాకాల మారంభమునుండి అగస్టు ౭ వ తేదీ వరకు మొత్తము సగటున ౧౧.౫౫ ఇంచుల వర్షము కురిసినది. గత సంవత్సరమిదే తారీఖువరకు ౧౦.౧౦ ఇంచులవర్షము కురిసెను.

గోధుమ పైరు

౧౩౩౭-౪౮ వ సంవత్సరమున నిజాంరాష్ట్రములో ౧౦,౨౫,౪౩౦ ఎకరములు సేద్యము చేయబడినది. గత వత్సరము కన్న ౪౬,౫౬౦ ఎకరములు తక్కువ సేద్యమైనది, ఇందు తెలంగాణములో ౧౫,౨౨౦ ఎకరములును, మరాట్వాడీలో ౩౦౪౫౩౬ ఎకరములును, సేద్యమయ్యెను. ఫలితము ౧౦౪౪౬ టన్నులు. గత వత్సరము కన్న ౪౫౦౩ టన్నులు హెచ్చు ఫలించినది.

---

౩ బీదవారు ఒక మూడవ తరగతిలోనే యుండ నిర్ణయింపుట సరిగాలేదు వీరు అన్నితరగతుల యిండ్లలో యున్నారు. మూడవతరగతిలో స్థలము చాలతక్కువ కాన సాధారణముగా పిల్లలతో తులతూగుచుండు ఒక పేద కుటుంబమునకు నివాసము చొప్పున ఆ మూడవతరగతి నిచ్చిన కొంతమంది బయటనే పండుకొనవలసివచ్చును.

ప్రస్తుతపు యిబ్బంది యెట్లున్నను చాలమంది జనులు తాముస్నయిండ్లలో స్వంతఖర్చుపైన, ముందు వాటిమీద తమకు ఏహక్కు లేదని వ్రాసియిచ్చియు, నీటిగొట్టముల పెట్టించుకొనుచున్నారు దీనికగు వ్యయమున్నను, నెలకు ఒక రూపాయి నీటిపన్ను పారిశుద్ధ సంఘమువారికి కట్టుచున్నారు కనుక వ్యయముల నింకేయుద్దేశ చేర్చినచో ఇప్పుడు తీసికొనబడుచున్న అద్దె సరసముగా యున్నదనియు, ఇందేమాత్రము ఎక్కువచేసినను ప్రజలనిబ్బంది పెట్టుట మంచిది కాదనియు నొక్కి చెప్పవలసి యున్నది.

పైకారణముల చక్కగా నాలోచించి దూరదృష్టిగల మనప్రభుత్వమువారు పేదజనులకష్టముల విచారించి కేవలము ఆరాయిష్‌బల్దా లాభాలాభములపై దృష్టి నుంచక, తగిన నిబంధన లేర్పరచి, యిప్పుడున్న అద్దెలనే యుంచవలెనని ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నాము: ఏలయన అవి మూలధనము వడ్డీసంబంధమగు లెక్కలు చూడబడిన తరువాతనే నిర్ణయింపబడినటుల తెలియుచున్నది.

కలరా నివారణోపాయములు

కర్నల్ జె. నార్మన్ వాకర్ గారు
(ఆరోగ్య శాఖాధ్యక్షులు)

కలరా నివారణమునకు పర్మాంగనేటు పొటాషం మేలైన ఔషధము

కలరా నిరోధ టీకాలు వేయుట మానవుల గాపాడుట కుత్తమమైన పద్ధతియని ప్రతివారికిని తెలిసియుండవలయును. కాని దానియొక్క గుణములు తరుచుగా కలరా వ్యాధిగ్రస్తుల కుపచారము చేయువారలకు తెలిసియుండుట మేలు, కొద్దిగృహములుగల గ్రామములో కొందరికి టీకాలువేసి మిగతవారికి వేయకుండుటచే వ్యాధి నివారణ కాజాలదు. ఇట్టి పద్ధతి నిష్ప్రయోజనము. రెండవది దీనివలన చాల ఖర్చు అగును.

కలరావ్యాధి యుద్భవించుటకు ముఖ్యకారణము అపరిశుభ్రమగు నీరును వాడుటయే ఇట్టి అపరిశుభ్రతను సులభముగ పొటాసియం పర్మాంగనేటు (Permanganate of Potash) ను నూతులలోన, పీపాలలోను, నీరు నిలిచియుండు తావులందును కలుపుటచే యీవ్యాధిని నిరోధించవచ్చును.

పొటాశియం పెర్మాంగనేటు సక్రమమగు పద్ధతులపైన వాడినచో గుణమివ్వకపోదని నా ౩౦ సంవత్సరముల అనుభవము వలన చెప్పగలను. ఈ ఔషధము ఒక టీస్పూను నీళ్లలో కలుపవలయును తదుపరి మెల్లగ అపరిశుభ్రమగు నీటిలోపోయవలెను. నూతిలోని నీటియందు బాగుగ కలయుటకు రెండో బకెటులో ముందుగ మందు కలిపిన నీరును కలిపి బావిలోపోసి నీరును బొక్కెనతో బాగుగ క్రిందు మీదు చేయవలయును. చిన్న నూతులకు ఒక ఛటాకు మందును పెద్దనూతులకు రెండు ఛటాకుల మందును చాలును. ఇట్లు నాల్గురోజుల కొకతూరి చేయవలయును. ఏలయన కలరావ్యాధికి లోనైన గృహస్థులవలన మధ్యమధ్య నీరు అపరిశుభ్రమగుచుండును పైమోతాదుకన్న హెచ్చు వాడకూడదు. దానివలన నీటియందు రుచి కలుగును. ప్రజలు త్రాగుటకై వెనకాడరు. ఈ మందుకలిపిన మొగులురంగు నీరు చెడ్డదికాదు, దానివలన కలరా పీడితులకు ఆరోగ్యము కలుగును.

అపరిశుభ్రమగు అన్ని నూతులయందు ఒకేసారి ఔషధము కలుపవలయును. త్రాగుటకు వాడుకొను నీరుగల నూతులయందు కూడ తప్పక కలుపవలయును ఇదియే ఈవ్యాధి నివారణోపాయము

కలరారోగులనుండి వ్యాధిక్రిములు వారికి పరిచర్య చేయువారికంటును. లేక ఈగలు రోగినుండి ఇతరులకు అంటించును. అపరిశుభ్రమైన నీరుండినచో ఈవ్యాధి నివారణ కాజాలదు. అందుచే మొదట మీరుపయోగించునీరును శుభ్రపరచుడు. రెండవది కలరారోగితో అనవసర సంబంధము విడువుడు. అనగా చాల అవసరమున్ననే కలరారోగివద్దకి పోవుడు. చీటికిమాటికిపోరాదు ఈ వ్యాధిక్రిమి భుజించు వస్తువులతోనే లోపలికి ప్రవేశించును. కాన భుజించుటకు పూర్వము నీరు త్రాగుటకు మున్ను చేతులును, గిన్నెలు కంచములును, బాగుగ శుభ్రపరచుడు ఆహారముపై ఈగలవాల నివ్వకుడు. పరిశుభ్రమైన నీటిని వాంచి ఆహారమునే ఉపయోగించుడు.

కలరా యింటిలోసోకిన మీ గృహమును యెట్లు పరిశుభ్రపరచవలయునో వైద్యుని తెలిసికొనుడు వైద్యసహాయము దొరకజాలని స్థలములలో అన్ని వస్తువులు శుభ్రపరచుటకు అగ్నియే మేలైనదని జ్ఞప్తి యుంచుకొనుడు. అనుమానాస్పదమగు వస్త్రములను, వస్తువులను కాల్చివేయుడు. భూమిపై మట్టినూనె చల్లుడు. కలరా రోగివద్ద పరిచర్యకై నొకమనిషి మాత్రము నుండవలయును. శిశువులను రోగివద్ద కెంతమాత్రము పోనీయరాదు. రోగియున్న యింటివారు అందరు నీరుతోడుటకు బావివద్దకు పోరాదు. ఒక్కరే ఇతరులు నీరు తెచ్చి పోయవలయును. ఆనీరు వారి ఇంటియందుండు పాత్రలలో పోసికోవలయును. నీరు చేదుపాత్రయు, రోగి యింటియందున్న పాత్రలును కలిపియుంచరాదు. దిగుడు బావులలోనికి ఈవ్యాధిక్రిములు చేరకుండ కాపాడుట శ్రేష్ఠతరము. కనుక బాధ్యతగల వ్యక్తులు రోగగ్రస్తులేకాని పాత్రలు మున్నగునవియేకాని తేకుండ యేర్పాటు చేయవలయును.

వైద్యశాఖాధికారులకు వ్యాధిసోకిన వార్త త్వరగా తెలుపవలయును. పోలీసు అధికారులును పోలీసుపటేలును, ఇతరులును, వెంటనే వ్యాధి వ్యాపించిన వార్త తెలుపవలయును. ఏదేని కారణమువలన ఈపని నెరవేరనిచో బాధ్యతగల వ్యక్తులు ఇతరమార్గముల ద్వారా వార్తనందచేయవలయును.

వైద్యసహాయములేనిచోట కలరా రోగికి చికిత్సచేయుటకు సులభమైనమార్గము పర్మాంగనేటు ఆఫ్ పొటాష్‌ను నీటిలోకలిపి రోగి త్రాగ కలిగినంత ఆనీరు నొసగవలయును. ప్రతిదఫ ఒక ఛటాకు మందునీరు మాత్రమే నివ్వవలయును. పర్మాంగనేటు ఆఫ్ పొటాషు వైద్యాలయములలోను, మాలు పోలీసు శాఖాధికారులవద్దను ఉచితముగ లభించును.

సింధునదీ వరదల వలన నష్టము

మొన్నటి వరదలవలన ఉత్తరసింధు ప్రాంతములో చాల నష్టము కలిగినది. ఇండ్లు కట్టుటకును బీదలకు సహాయము చేయుటకును, కోట్లకొలది ధనము కావలయునని తెలియుచున్నది. ఈవిషయమున రాజప్రతినిధిగారికి తంతి పంపబడినది. భూమ్యాదాయమే ౧౦ లక్షలు నష్టమైనదని కమిషనరుగారు తెలుపుచున్నారు.

కావలెను

తెనుగు చక్కగా కంపోజు చేయుగల కంపాజిటర్లు కావలయును. వెంటనే వివరములకై యీ క్రింది విలాసమునకు వ్రాయుడు.

గోలకొండ ముద్రాక్షరశాల

త్రూపు బజారు,

హైదరాబాదు దక్కన్.

ఈసిగరెట్లు

హనీడ్యూసిగరెట్లు

HONEYDEW

TRADE MARK

CIGARETTES

మూడు అణాలు

మీరుచదివినాలా?

౧	రెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౪-౦
౨	సంఘోద్ధరణము	౦-౮-౦
౩	పంచముల చరిత్ర	౦-౪-౦
౪	భారతీయ స్త్రీ ధర్మములు	౦-౪-౦

లేకున్న నేడే తెప్పించుకొనుడు.

ఈ నాలుగు గ్రంథములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ శివప్పన్న చరిత్రము ౨ జడికంటి రామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములుచితముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు.

గోలకొండ పత్రికా కార్యాలయము
త్రూపు బజారు హైద్రాబాదు (దక్కన్)

శ్రీ హైద్రా సుదర్శన హోటలు

(Sudershan Hotel)

అఫ్జల్ గంజు హైద్రాబాద

విశాలమైన గదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము నగరమునకు మధ్యన ఆఫీసులు. కార్యాలయములు, పాఠశాలలు, మార్కెటులు బజారు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దర్శించిన అన్నివిధము విశదము కాగలదు. ధరలు అతి హెచ్చు. వెంటనే వివరములు కనుగొనుడు.

మేనేజరు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 బి. ఎస్. సెట్టి అండు కో రెసిడెన్సీబజారు
2 నా. గౌరీశంకరవర్మ ,,
3 కాళిదాసు బి పురోహిత్ ,,
4 డి. దుర్గా మెహతా ఫత్తేరు మసీదు ఎదుట } గౌలిగూడ

సికింద్రాబాదు

1 మట్వూరి నారాయణ మార్కెటు బజారు.

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను
పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము కలిగించును
ఒక బుడ్డి వెల ౧ రూపాయి

పోస్టు ఖర్చులు ౯ అణాలు

ఎల్ల చోటులయందును దొరకును
K. T, DONGRE & Co,
GIRIGAUM, BOMBAY



అమృతాంజనము

తలనొప్పులు, పార్శ్వపు నొప్పులు, పక్షవాతము, బెణుకులు, తీపులు, వాపులుఅను గోలకొండకు వజ్రాయుధము.

అమృతాంజనము డిపో
మద్రాసు బొంబాయి

గోలకొండ పత్రిక

త్రూపు బజారు హైద్రాబాదు దక్కన్.

సంవత్సరము చందా

		రు. ౭-౦-౦
అర్థ	,,	౩-౧౨-౦
విడి పత్రిక		౦-౧-౪

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy.